MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 285 | మంగళవారం 5 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# పీ4.. పేద కుటుంబాలకు పెద్ద అండ



- సంక్షేమం, సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని
- పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం
- సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం
- మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, - మిగతా3లో

# అమరావతిలో మార్చి నాటికి ఉద్యోగుల ఇళ్లు పూర్తి



- 4 వేల ఇళ్లు పూర్తి చేస్తాం
- ఎవరెన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి
- మీడియాతో మంత్రి నారాయణ

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 5):**

ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతిని మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ స్పష్టం చేసారు. అసలు అమరావతిలో పనులే జరగడం లేదని ఆరోపణలు చేస్తున్న వారు క్షేత్రస్థాయికి వచ్చి చూడాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు మంత్రి నారాయణ. శాఖమూరు రిజర్వాయర్, కొండవీటి వాగు, గ్రావిటీ కెనాల్ తో పాటు అనంతవరం పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు. ఆ తర్వాత మంత్రి మీడియాతో మాట్లాడుతూ..అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 2014-19 మధ్యలోనే టెండర్లు పూర్తిచేసి పనులు కూడా ప్రారంభించాం. గత ప్రభుత్వం మూడుముక్కలాటతో మొత్తం నాశనం చేసింది. అసలు రాజధాని ఎక్కడో క్లారిటీ ఇవ్వలేదు. రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న టెండర్లు క్లోజ్ - మిగతా2లో

# తప్పుడు సాక్ష్యాలతో కేసులు.. బాబు పాలనంతా అన్యాయమే

- న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదు
- తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారు
- పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుంది
- న్యాయవాదులుగా మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు
- పార్టీకి అన్నివేళలా తోడుగా, పెద్దన్నగా మీరు ఉంటున్నారు
- న్యాయవాదులుగా మీరు పోషిస్తున్న పాత్ర అభినందనీయం
- చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు పాలనలో కలియుగ రాజకీయాలు చూస్తున్నాం.. న్యాయం, ధర్మం ఎక్కడా కనిపించడం లేదన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి. తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలతో కేసులను నడిపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ, తప్పుడు కేసుల్లో బాధితుల తరఫున న్యాయవాదులు నిలబడాలన్నారు. న్యాయవాదుల సేవలను పార్టీ ఎప్పుడూ మరిచిపోదు అంటూ హామీ ఇచ్చారు. పార్టీకోసం కష్టపడే వారికి తప్పకుండా వారికి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల లీగల్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్.. 'రాష్ట్రంలో ప్రత్యేకమైన - మిగతా3లో

# హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి



- హజ్ యాత్రకు ఇప్పటి వరకు 2,222 దరఖాస్తులు
- మైనారిటీ శాఖ ఆస్తుల జాబితా సిద్ధం కోసం కార్యాచరణ
- మైనారిటీ శాఖాధికారులకు మంత్రి ఫరూక్ ఆదేశం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ కు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్తుల జాబితాను సిద్ధం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలని ఆ శాఖాధికారులకు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. మంగళవారం - మిగతా3లో

# ఆంధ్ర క్రికెట్ కుమీరు చేసిన సేవలు వెలకట్టలేనివి

## మీ స్ఫూర్తితో క్రికెట్ ను మరింత అభివృద్ధి చేస్తాం

## అశోక్ గజపతిరాజుని సన్మానించిన కేశినేనిచిన్ని సానా సతీష్ బాబు

**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 5**

ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి కోసం మీరు అధ్యక్షునిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి డబ్బులు లేని సమయంలో సొంత డబ్బుతో ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి చేశారని మీరు చేసిన సేవలు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు అన్నారు ఇటీవలనే గోవా గవర్నర్గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజును ఢిల్లీలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించి కే సినేని చిన్ని సానా సతీష్ బాబు అభినందనలు తెలియజేశారు మీ స్ఫూర్తితో రాబోవు - మిగతా2లో




# హంద్రీనీవా నుంచి మా గ్రామానికి నీరు ఇవ్వండి

**- సాగు, తాగునీరు ఇచ్చి ఆదుకోండి... ఓబుళనాయనపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి**

**- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తుల వినతి**





**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 5:** మా గ్రామంలో మాకు, పంట పొలాలకు తాగునీరు ఇచ్చి ఆదుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం మండలం ఓబుళనాయనపల్లి, బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామంలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. శ్రీరామ్ స్వయంగా వారి సమస్యలు విని అర్జీలు స్వీకరించారు. ఓబుళనాయనిపల్లి గ్రామస్తులు ప్రత్యేకంగా శ్రీరామ్ ని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో చీనీ, దానిమ్మ, మామిడి, వేరుశనగ పంటలు ఎక్కువగా పండిస్తున్నారన్నారు. దాదాపు 450 బోరు బావులు ఉన్నాయని... అయితే చాలాసార్లు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. అందుకే మా గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరు వచ్చే అవకాశం ఉందని.. ఆ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం వాటర్ ప్లాంట్ 4కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉందని.. అక్కడి:నుంచి తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేస్తే గ్రామానికి నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉంటుందన్నారు. అలాగే మా గ్రామానికి ఇప్పటివరకు స్మశాన వాటిక లేదని.. దయచేసి మీరైనా ఆ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు శ్రీరామ్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే ఓబుళనాయునిపల్లి గ్రామంతో పాటు ఎర్రాయపల్లిలో పలు సమస్యల పై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై వేగంగా పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తామన్నారు. హంద్రీనీవా పథకం కి సంబంధించి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు తెలియజేస్తామని.. కచ్చితంగా గ్రామంలో పంటలు కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయని.. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాల మీద... సంబంధిత మంత్రులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకులు బాధ్యత తీసుకునే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు.....

# ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం

**- సొసైటీలు, మార్క్ ఫెడ్ లకు ఎరువుల సరఫరా ఆలస్యం అవ్వకూడదు**

**- అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు**



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 5) :** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కు అన్ని సహకార సంస్థలలో, ప్రైవేట్ కంపెనీలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలని, కొరత సంభవించే అవకాశం ఉంటే ముందుగానే గ్రహించి ఎరువుల సరఫరా పెరిగేలా వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఎరువులు, వాటి సరఫరా, కొన్ని ప్రాంతాలలో యూరియా సరఫరాపై అందుతున్న సమాచారం పై మంగళవారం విజయవాడలో వ్యవసాయ అధికారులు, జిల్లా కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రైతు ఎరువుల కోసం ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సహకార సంస్థను అధికారులు పర్యవేక్షిస్తూ, అందరికి ఎరువులు అందుతున్నాయా లేదా అని తనిఖీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందు చూపుతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తో సంప్రదించి మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ పరిమాణంలో ఎరువులను రాష్ట్రానికి తెప్పించినా కూడా పలు ప్రాంతాలలో యూరియా సరఫరాపై పత్రికలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న వార్తలు వస్తున్నాయన్న విషయాన్ని గ్రహించి వాటి కారణాల గురించి మంత్రి వాకబు చేశారు. శ్రీకాకులం జిల్లాలో ఎరువుల కొరత అంటూ వచ్చిన వార్తలపై కలెక్టర్ ను మంత్రి ప్రశ్నించగా వంశధార ప్రాజెక్టు లో ముందుగా నీటిని విడుదల చేయడం వల్ల విస్తీర్ణం పెరిగిందని, జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉందని అందుకు గాను 18,000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్వప్నీల్ దినకర్ మంత్రికి వివరించారు. రైతులు ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులు కొనటానికి విముఖత చూపిస్తున్నారని , వారు గ్రామంలో ఉన్న రైతు సేవాకేంద్రాలకు ఎరువులు అందించాలని కోరుతున్నారని తెలిపారు. గతంలో ఎరువుల తక్కువ అవసరం ఉన్న ఆర్ ఎస్ కే లకు ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేశారని తెలిపారు. ప్రభుత్వ కోట 50 శాతం ఎరువులు మన్యం, విజయనగరం జిల్లాల సొసైటీలు, ఆర్ ఎస్ కే లకు వెళ్తున్నాయని, శ్రీకాకుళం జిల్లాకు ప్రైవేట్ డీలర్ లకు వెళ్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ డీలర్ల వద్ద వీఆర్ఓ ల పర్యవేక్షణలో అమ్మిస్తున్నామ ని తెలిపారు. నంద్యాల, అవనిగడ్డ కు సంబంధించి వచ్చిన వార్తలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న చిన్న విషయాలను కొండంతలుగా ప్రచారం చేసి కొంత మంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని, వారికి అవకాశం ఇవ్వకూడదు కలెక్టర్లకు మంత్రి సూచించారు. జూలై, ఆగస్ట్ నెలలకు సంబంధించి రాష్ట్రానికి రావల్సిన బకాయి ఎరువులను వెంటనే రాష్ట్రానికి పంపాలని కేంద్రాన్ని కోరడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మంత్రికి వివరించారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి త్వరితగతిన యూరియాను రాష్ట్రానికి వచ్చేలా చొరవ చూపుతామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### ఎరువుల సరఫరాపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొరత అంటూ కొన్ని పత్రికలు, వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మోద్దని మంత్రి తెలిపారు. 2025 ఖరీఫ్ సీజన్ కు రాష్ట్రంలో 16.76 లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులను (యూరియా- 6.22 లక్ష టన్నులుబీ డి.ఏ.పి - 2.60 లక్ష టన్నులుబీ ఎం.ఓ.పి %-% 0.70 లక్ష టన్నులుబీ యస్ యస్ పి %-% 0.94 లక్ష టన్నులుబీ కాంప్లెక్స్ లు %-% 6.30 లక్ష టన్నులు) పంపిణీకి కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 7.14 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా 2.98 లక్ష మెట్రిక్ ట న్నులు, డి.ఏ.పి - 0.46 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి- 0. 65 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.45 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 2.59 లక్ష మెట్రిక్ టన్నులు) ప్రారంభ నిల్వలు అందుబాటులో ఉన్నాయని , ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు రాష్ట్రంలో 8.11 లక్ష మెట్రిక్ టన్నుల అవసరం (జూలై నెలవరకు) కాగా, 8.80 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా -2.91 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి - 1.48 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి - 0.21 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.73 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 3.48 లక్ష మెట్రిక్ టన్నులు) ఎరువులు సరఫరా అయ్యాయని తెలిపారు . ఖరీఫ్ పంట కాలానికి 15.94 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులు (యూరియా- 5.89 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి - 1.94 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి - 0.87 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 1.18 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు - 6.07 లక్ష మెట్రిక్ టన్నులు), రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు

### రైతాంగానికి అందుబాటులో ఎరువులు

ఏప్రిల్ నుండి ఆగస్ట్ 5వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మొత్తం 8.91 లక్ష మెట్రిక్ టన్నుల (యూరియా-3.77 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి-1.06 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పి - 0.47 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.62 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 2.98 లక్ష మెట్రిక్ టన్నులు) ఎరువుల విక్రయాలు జరిగాయని తెలిపారు. ఆగస్ట్ 5వ తేదీ నాటికి రాష్ట్రంలో మొత్తం 7.03 లక్ష మెట్రిక్ టన్నులను (యూరియా -2.11 లక్ష మెట్రిక్ న్నులు, %ఱ%డి.ఏ.పి- 0.88 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి- 0.39 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి -0.56 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు %-% 3.09 లక్ష మెట్రిక్ టన్నులు), కో ఆపరేటివ్ సొసైటీలలో, ఆర్.ఎస్.కె లలో, మార్క్ ఫెడ్ గోదాములలో, రిటైల్/హోల్ సేల్, మరియు కంపెనీ గోదాములలో ఎరువులును రైతాంగానికి అందుబాటులో ఉన్నాయని వివరించారు. మార్క్ ఫెడ్ మరియు కో ఆపరేటివ్ సొసైటీలలో 1.41 లక్ష మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచి, మిగిలిన ఖరీఫ్ సీజన్ కు అంతరాయం లేకుండా సరఫరా చేయటానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పై ఎరువుల నిల్వలతో పాటుగా ఆగష్టు 2025 నెలకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 4.58 లక్ష మెట్రిక్ టన్నులు ఎరువులు భారత ప్రభుత్వం ద్వారా (యూరియా- 1.65 లక్ష మెట్రిక్ టన్నులు, డి.ఏ.పి- 0.72 లక్ష మెట్రిక్ టన్నులు, ఎం. ఓ పి -0.20 లక్ష మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు- 1.80 లక్ష మెట్రిక్ టన్నులు, యస్ యస్ పి - 0.22 లక్ష మెట్రిక్ టన్నులు ) కేటాయించడం జరిగిందని వీటి సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నదన్నారు.

రాష్ట్రం లో ఇప్పటివరకు ఎటువంటి యూరియా సరఫరాలో జాప్యం రాకుండా కో ఆపరేటివ్ సొసైటీలు, రైతు సేవ కేంద్రాలు మరియు ప్రైవేట్ దుకాణాల ద్వారా గ్రామములో రైతులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. దేశీయంగా ఉన్న అన్ని ఎరువుల కర్మాగారాలు యూరియాను ఉత్పత్తి చేస్తున్నాయని, అలాగే విదేశాలనుండి కూడా అవసరమైన యూరియా దిగుమతులు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన పంట కాలం లో కూడా యూరియా సరఫరాలలో ఎటువంటి ఇబ్బంది రాదని మంత్రి తెలియజేశారు. రాష్ట్రానికి ఆగష్టు నెలలో 1.65 లక్ష మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 16000 మెట్రిక్ టన్నులు జిల్లాలకు సరఫరా అయిందని, రాబోవు వారం రోజులలో మరో 27000 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరాకు తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. నూతనంగా రూపొందించబడిన సాంకేతికంగా అభివృధి పరచిన నానో యూరియా , నానో డి ఏ పి ఎరువులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఇవి సాంప్రదాయ ఎరువులకు అనుబంధంగా పంటల ఎదుగుదలలో తోడ్పడతాయని, నానో ఎరువులను ఉపయోగించు విధానంలో అనుకూలతను దృష్టిలో ఉంచుకుని వాడవలసిన మొత్తం పరిమాణంలో 25 శాతం మూలకాలను నానో ఎరువుల ద్వారా పంటలకి అందించొచ్చని అన్నారు. ఎవరైనా డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి , ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా , ఎరువులను మళ్లింపు చేసిన, ఎం ఆర్ పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు విక్రయించిన వారి లైసెన్స్ లు రద్దు చేసి, ఎరువుల నియంత్రణ చట్టం 1985, ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

### పనిగట్టుకుని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని మంత్రి అన్నారు. తాము ఎంత మంచి ప్రజలకు చేస్తుంటే అందుకు భిన్నంగా మంచి ప్రభుత్వంపై పనిగట్టుకుని వైసీపీ ఆలీ బాబా 40 దొంగలు తప్పుడు ప్రచారాలను చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24 సంవ్సర కాలంలో పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 17 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేస్తే , కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 కాలంలో ఇదే పీఏసీఎస్, ఆర్ ఎస్ కే ల ద్వారా 6 లక్షల 99 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందచేశామని మంత్రి తెలిపారు. రైతులకు మేలు జరిగే విధంగా ప్రణాళికలు రూపొందించి ఎక్కువ మొత్తంలో ఎరువులను అందచేశామని, సరైన వివరాలు తెలుసుకుని వైసీపీ నేతలు మాట్లాడితే బాగుంటుందని హెచ్చరించారు. కాకీ లెక్కలు చెప్పి ఎన్నాళ్లు పబ్బం గడుపుకుంటారని మంత్రి అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు.

ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రత్యేక వ్యవసాయ ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా సహకార అధికారులు, జిల్లా మార్క్ ఫెడ్ జనరల్ మేనేజర్లు ,ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

## ఆంధ్ర క్రికెట్ కుమీరు చేసిన సేవలు వెలకట్టలేనివి

-మొదటిపేజీ తరువాయి

రోజుల్లో ఆంధ్ర క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై గోవాగవర్నర్ అశోక్ గజపతి రాజుతో చర్చించారు మీ సలహాలు సూచనలతో ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి చేస్తామని మీ సలహాలు సూచనలు ఎప్పుడూ ఇవ్వాలని కేశినేని చిన్నిసానా సతీష్ బాబు కోరారు

## మూడేళ్లలో రాజధాని తొలిదశ నిర్మాణం పూర్తి చేస్తాం

**అమరావతి:** అమరావతిలో పనులు జరగట్లేదని అసత్యప్రచారం చేసే వాళ్లు .. వచ్చి కళ్లతో చూడాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ సూచించారు. రాజధాని అమరావతిలో వివిధ కాలువల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా ఇటీవల పనులకు ఆటంక మేర్పడిందని వెల్లడించారు. ఎవరెన్ని కుట్రలు పన్ని, ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా.. మూడేళ్లలో అమరావతి నిర్మాణం తొలిదశ పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. సింగపూర్‌లో ఉన్న అత్యున్నత నిర్మాణ ప్రమాణాలు ఇక్కడ అమలు చేస్తామని వెల్లడించారు. రివర్ ఫ్రంట్ సుందరీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాజధాని రైతుల సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## అందుకే ఆరాటపడుతున్న జగన్

**గుడివాడ, ఆగస్ట్ 05:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోతున్న నావ అని.. దానిని కాపాడుకోవడానికే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆరాటమంతా అని ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయంటూ మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి రామానాయుడు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం గుడ్లవల్లేరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. వై నాట్ 175 లాంటిదే.. జగన్ 2.0 కూడా అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలని.. అంతే కానీ 2 కళ్లు పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా అంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. మద్యం కుంభకోణంలో జగన్ ముఠా లూటీల సొమ్ము దొరకడంతో.. ఆయనలో ఆందోళన మొదలైందన్నారు. అదీకాక వైఎస్ జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరిగా వైఎస్ జగన్ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. విధ్వంసం సృష్టించేందుకే.. పరామర్శల ముసుగులో వైఎస్ జగన్ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. 2024లో జగన్ నుండి.. ఏపీ ప్రజలు విముక్తి పొందారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే.. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు కోరుకుంటారని వైసీపీ అధినేత వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని భావనతో.. రాష్ట్రంలో అశాంతి, అరాచకం సృష్టిస్తున్నారంటూ వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి నిమ్మల నిప్పులు చెరిగారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా? అంటూ వైఎస్ జగన్ ఈ సందర్భంగా నిలదీశారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు పెదన, గుడ్లవల్లేరు మండలాల్లోని పలు గ్రామాల్లోని కాలువలు, లాకులకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా గ్రామస్తుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో మంత్రి నిమ్మల వెంట పెడన,గుడివాడ ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము ఉన్నారు.

## హజ్ యాత్రికుల కోటా పూర్తి కావాలి

-మొదటిపేజీ తరువాయి

వెలగపూడి సచివాలయం 3వ బ్లాక్ లోని మైనారిటీ సంక్షేమ శాఖ పేషి లో మంత్రి ఫరూక్ వివిధ అంశాలపై సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వక్ఫ్ సర్వే కమిషనర్ శిరీన్ బేగం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్ తదితరులతో శాఖపరమైన వివిధ అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మైనారిటీ శాఖలోని అన్ని ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలని, ఆస్తుల రక్షణ, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. హజ్ -2026 కోసం యాత్రికుల నుండి దరఖాస్తు గడువు చివరి తేదీ 7 నాటికీ రాష్ట్రానికి కేటాయించిన కోటా 2556 కంటే తక్కువ కాకుండా దరఖాస్తులు అందేలా చూడాలని హజ్ కమిటీ ఈవో ను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి హాజ్ యాత్రకు సంబంధించి ఇప్పటివరకు 2,222 దరఖాస్తులు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి, అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలను సకాలంలో తీసుకోవాలని వక్ఫ్ బోర్డు సిఈవో కు మంత్రి ఫరూక్ సూచించారు. రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని మైనారిటీ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆయా శాఖల ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## అమరావతిలో మార్చి నాటికి ఉద్యోగుల ఇళ్లు పూర్తి

ooo-మొదటిపేజీ తరువాయి

చేయడంతో పాటు ఇతర ఆర్థిక అంశాలను కొలిక్కి తీసుకొచ్చి పాత నిర్మాణాలపై ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేసి ముందుకెళ్తున్నామన్నారు మంత్రి. ప్రస్తుతం రాజధానిలో అన్ని పనులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు అధికారులు, ఉద్యోగులకు సంబంధించి 4 వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఇదే సమయంలో రోడ్లు, డ్రైనేజి పనులు కూడా దాదాపు పూర్తికావచ్చినట్లు చెప్పారాయన. అయితే లేఅవుట్ రోడ్ల డిజైన్లు మాత్రం ఈనెలాఖరుకు ఐఐటీ నిపుణులు ఫైనల్ చేస్తారని అన్నారు. ఇక రాజధానిలో వరద ముంపు నివారణ కొరకు కాలువల డిజైన్లు నెదర్లాండ్స్ అధికారులతో చేయించామన్నారు. రాజధానిలో కొండవీటి వాగు 23.6 కిమీ, పాలవాగు 16.5 కిమీ, గ్రావిటీ కెనాల్ ను 7.843 కిమీలు మొత్తంగా 47.94 కిమీ మేర కాలువలను వెడల్పు చేసి లోతుగా తవ్వుతున్నామన్నారు. వీటితో పాటు శాఖమూరు రిజర్వాయర్ ను 0.03 టీఎంసీల కెపాసిటీతో 50 ఎకరాల్లో కృష్ణాయపాలెం రిజర్వాయర్ ను 0.1 టీఎంసీతో 190 ఎకరాల్లో అలాగే నీరుకొండ రిజర్వాయర్ ను 0.4 టీఎంసీల కెపాసిటీతో 440 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు...వర్షాల కారణంగా కాలువల పనులు కొంచెం నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు...2027 అక్టోబర్ లోగా ఆయా పనులు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నప్పటికీ వచ్చే ఏడాది చివరకు పూర్తిచేసేలా వేగంగా పనులు జరుగుతున్నా యని మంత్రి నారాయణ చెప్పారు. రాజధానిపై కొనసాగుతున్న కుట్రలు.. అమరావతిలో పనులు జరగడం లేదని కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని..అమరావతిపై ఎన్ని కుట్రలు పన్నినా మూడేళ్లలో ఖచ్చితంగా పూర్తిచేసి తీరుతామని అన్నారు...బ్లూ- గ్రీన్ రాజధానిగా అమరావతి ఉండేలా 30 శాతం పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. కృష్ణా రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కూడా త్వరలోనే ప్రారంభిస్తామని, ట్రంక్ రోడ్ల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా లేఅవుట్ రోడ్లకు త్వరలో పనులు ప్రారంభిస్తామ న్నారు..రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో గతంలో పాతిన సరిహద్దు రాళ్లు తొలగిపోయాయని తాజాగా ఆయా లేఅవుట్ లలో మౌళికవసతులు కల్పించే కాంట్రాక్ట్ ఏజెన్సీలు సరిహద్దు రాళ్లను పాతుతాయని తెలిపారు. రాజధానిలో సుమారు 25 వేల మందికి ఈ ఏడాది కౌలు నిధులు జమ చేయాల్సి ఉండగా...నిన్నటి వరకూ రకరకాల కారణాలతో 7 వేల మందికి జమ కాలేదన్నారు. తాజాగా పెండింగ్ లో ఉన్న నిధులు కూడా అకౌంట్లలో జమ అయ్యాయి. అయితే బ్యాంకు అకౌంట్ తప్పుగా ఉండటం, కొంతమంది మరణించడం, మరికొంతమంది భూమి అమ్ముకోవడం వంటి కారణాలతో 900 మందికి నిధులు జమకాలేదన్నారు..అటువంటి అకౌంట్లను మరోసారి పరిశీలిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు..కౌలు నిధులు జమకాని రైతులు వెబ్ సైట్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. గత ప్రభుత్వం సింగపూర్ కు మన సీఐడీ అధికారులను పంపించి వారిపై విచారణ చేయించింది...దాంతో సింగపూర్ ప్రభుత్వం ఎంతో బాధపడింది...గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ - ఏపీ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించేందుకే సీఎం చంద్రబాబు సింగపూర్ వెళ్లారని అన్నారు. సీఎం చంద్రబాబు సింగపూర్ ప్రెసిడెంట్,సీనియర్ మంత్రులను కలిసారు...అన్ని విధాల సహకరిస్తామని వారు చెప్పారు.పరిశ్రమల పెద్దలను కలిసారు.అధికారులతో చర్చించమని సీఎం

# ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు
# డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అంటూ ర్యాలీ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 05:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలం మాలపాడు గ్రామంలో కోడ్ నెంబర్ 239 అంగన్వాడి సెంటర్ లో తల్లి పాలు వారోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వరహాలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తల్లిపాలు వారోత్సవాల అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు నిర్వహిస్తున్నట్టు సిడిపిఓ తెలియజేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పుట్టిన తన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రిపాలను తన బిడ్డకు పట్టించాలని తల్లిపాలు పట్టడం వల్ల పుట్టిన పిల్లలు ఆరోగ్యవంతంగా పోషక లోపాలు లేకుండా పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. అంగనవాడి పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బాల సంజీవిని కిట్ల లో నాణ్యమైన రెండు కేజీలు సోదిపిండి కేజీ అటుకులు 1/2 కేజీ బెల్లం పావు కేజీ ఎండు ఖర్జూరం 250 గ్రాముల వేరుశెనగ చిక్కీలు వీటితోపాటు మూడు కేజీల నాణ్యమైన రైస్ కేజీ కందిపప్పు 1/2 కేజీ పామ్ ఆయిల్ ఐదు లీటర్ల పాలు 25 కోడిగుడ్డులు మెనూ ప్రకారంగా అందించడం జరుగుతుందని గర్భిణీ బాలింతలకు వివరించారు గర్భిణీ బాలింతలకు రక్తహీనత లేకుండా సంపూర్ణ ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని రతహీనత నుండి కాపాడుకోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. తమ పిల్లలను అంగనవాడి సెంటర్లకు పంపించి పిల్లల మేధావిశక్తి పెరిగే విధంగా తల్లులు తోడ్పడాలని చిన్న వయసు నుంచి విద్యాబుద్ధులు అలవాటే విధంగా అంగన్వాడి టీచర్లు విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. బాలింతలకు రతహీనత లేకుండా మంచి రుచికరమైన పోషక హారం తీసుకోవాలని ప్రతిరోజు భోజనంలో మునగాకు పొడిని తప్పనిసరిగా తీసుకోవాలని ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని తద్వారా గర్భిణీ స్త్రీ కు రక్తహీనత లేకుండా చేస్తుందని అంగనవాడి సెంట్రల్ ద్వారా అందిస్తున్న బాల సంజీవిని కిట్లను మంచి పోసిక విలువల కూడిన కిట్లను అందించడం జరుగుతుందని అన్నారు.పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపిల్లల వైద్యులను సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలని గర్భిణీ బాలింతలు వర్షాకాలంలో తల్లులు పిల్లల పట్ల జాగ్రత్తలు తో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ప్రతిరోజు కాచి చల్లార్చిన మంచి నీళ్లను త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి. సూపర్వైజర్ పార్వతి. గ్రామ సెక్రెటరీ. అంగన్వాడి వర్కర్లు. అంగన్వాడి హెల్పర్లు. కూటమి నాయకులు. గర్భిణీ బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ గజపతి రాజు దంపతులకు టిడిపి ఎంపీలు సన్మానం

– కేంద్రమంత్రి పెమ్మసాని నివాసంలో అల్పాహార విందు హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబు





**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్టు 5:** కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు ఢిల్లీలోని ఆయన నివాసానికి ఢిల్లీ పర్యటనలో వున్న గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, సతీమణి సునీలా గజపతిరాజు మంగళవారం విచ్చేశారు. కేంద్ర మంత్రి పెమ్మసాని నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో గవర్నర్ అశోక్ గజపతి రాజు దంపతులతో పాటు టిడిపి ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం అశోక్ గజపతి రాజు–సునీలా గజపతి రాజులను టిడిపి ఎంపీలందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్, బైరెడ్డి శబరి,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయ్ శ్రీనివాస్, కలిశెట్టి అప్పల నాయుడు, ఎం.శ్రీ భరత్, రాజ్యసభ ఎంపీ లు సానా సతీష్, బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి
# వచ్చిన తర్వాత పేదల ఇళ్లపై దాడులు-మాజీ ఎమ్మెల్యే సత్తి

## – ఇదేనా ప్రజాప్రభుత్వం రామకృష్ణారెడ్డి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 05:** కుతుకులూరు గ్రామంలో స్థానిక నాయకుల విగ్రహాల కోసం పేదల గుడిసెలను కూల్చి వారి భవిష్యత్తును నేలమట్టం చేసిన స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనపర్తి నియోజకవర్గంలో ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఇళ్లపై దాడులు ప్రతి రోజు ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. మానవత్వం లేని పాలన ప్రజలను విసిగిస్తోంది. ఎస్సీ, బీసీ, పేద వర్గాల ఇళ్లు,షెడ్లు లే టార్గెట్ ఒకే విధమైన దాడులు... ఒకే లక్ష్యం – పేదల జీవనాధారాలపై కరాళ నృత్యం రామకృష్ణా రెడ్డి అధికారంలోకి వచ్చాకే పేదల ఇళ్లపై మొదలైన ఈ దాడుల పర్వం బిక్కవోలు, దోమాడ, పందలపాక, కొమరిపాలెం, రాజుపాలెం – ఇప్పుడు కుతుకులూరు వరకు వ్యాప్తి చెందింది ఈ ధ్వంసకాండ. ముమ్ముందు ఇంకా ఎంత మంది పేదల ఇళ్ళు కూల్చుతావు రామకృష్ణా రెడ్డి? ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే... పేద ప్రజల ఇళ్ళు మాత్రం నేలమట్టం ఈ ఘటనల వెనుక పూర్తిగా శాసనసభ్యుడి హస్తం ఉందంటున్న బాధితులు. అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలోని ఎస్సీ పేటలో దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న పేదవారి గుడిసెలను కూల్చేసి ఇప్పుడు వారి జీవితాలనే ప్రశ్నార్థకంగా మార్చేశారు. సుమారు 50 ఏళ్లుగా అదే ప్రాంతంలో నివసిస్తున్న పది కుటుంబాల గుడిసెలను ఈరోజు ఉదయం స్థానిక శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి అండదండలతో పేదల గుడిసెలను నేలమట్టం చేశారు. ఈ గుడిసెల్లో వృద్ధులు, మహిళలు, అలాగే వారి జీవనాధారమైన పశువులు కూడా నివసించేవి. ఇంత కాలం ఇక్కడే తమ జీవితాన్ని సాగిస్తున్న ఈ నిరుపేద ప్రజలకు ఇప్పుడు మాత్రం ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ స్థలంలో నాయకుల విగ్రహాలు పెట్టేందుకు పేదవారి గుడిసెలను తొలగించారు. ప్రజలకు పునరావాసం లేకుండా, కనీస సమాచారం లేకుండా ఈరోజు ఉదయం వందలాది మంది పోలీసులతో ఎటువంటి జాలీ,దయ లేకుండా గుడిసెలను కూల్చేశారు. మా గుడిసెలు కూల్చేసి ఇప్పుడు మాకు ఉండటానికి స్థలం లేదు మా జీవనాధారమైన పశువులు బతుకుబండిని పోగొట్టారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టి మీరు సంతోషంగా ఉండవచ్చు కానీ, ఓట్ల అడగటానికి వస్తే ఎలా వస్తారో మేము చూస్తాం!" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులతో పాటు మహిళా విభాగం నాయకురాలు కూడా ఉండటం, ఆస్తిని రక్షించాల్సిన ప్రభుత్వమే ఇప్పుడు ధ్వంసానికి ముందుండటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేమేమైనా సంఘవిద్రోహ శక్తులమా? మా ఇళ్లు కూల్చేసి అక్కడ విగ్రహాలు పెడతారట. ఇక ప్రతి రోజు మేము ఆ విగ్రహాలకి దణ్ణం పెట్టుకోవాలా?" అంటూ బాధితుల వాపోయారు. ఇంకెన్ని కుటుంబాలు రోడ్డున పడితే నీ హృదయం చల్లబడుతుంది రామకృష్ణా రెడ్డి.?

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించండి

– స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండిలి

– జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, ఆగస్టు 05:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆగస్టు 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరగనున్న వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్, వైట్ వాష్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక ఆర్డీవో సువర్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి



–ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 05:** పత్రికలు, మీడియా సంస్థలలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్( ఐజేయు) ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు సత్తిశ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు, పాత్రికేయుల పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు,రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జర్నలిస్ట్ ల డిమాండ్ దే నిర్వహించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రమాద బీమా పాలసీని , అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని కోరారు, కోవిడ్ కాటుకు గురై మృతి చెందిన పాత్రికే కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని కోరారు, 2025 26 సంవత్సరానికి గాను కొత్త అక్రిడేషన్లను మంజూరు చేయాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు,

# బహుజనుల భవిష్యత్తు కార్యాచరణ కోసం, ఆగస్టు 23 నుంచి జిల్లాల పర్యటన

– ప్రజాప్రతినిధుల సమావేశం తీర్మానాలు.

– డా. పోతుల నాగరాజు



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 5:** దేశంలో జరుగుతున్న సామాజిక వివక్ష, దోపిడీ పైన, బీసీ ఎస్సీ ఎస్టీ, , మైనారిటీ, పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమ పైన,రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్యనేతల సమావేశంలో చర్చించి, ఈ సమస్యల పరిష్కరము కోసం ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడానికి నిర్ణయం తీసుకొంటూ, అని పోతుల నాగరాజు అన్నారు చేపట్టే భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈ కింది అంశాలపైన చర్చించి ఏక గ్రీవా తీర్మానం చేయడం జరిగింది. అని డాక్టర్ పోతుల నాగరాజు వివరించారు

**తీర్మానాలు..**

జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి.బీసీలకు 44% శాతం రిజర్వేషన్లను, చట్టసభ లలోను, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలో, న్యాయ వ్యవస్థ లో కల్పించాలని, SC, ST, BC, మైనార్టీ కార్పొరేషన్లకు లక్ష కోట్ల రూపాయల నిధులను బడ్జెట్ లో కేటాయించాలి.రాష్ట్రం లో కాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలి ,హైకోర్టు, సుప్రీం కోర్ట్ న్యాయ మూర్తులనియామాకాలలో రిజర్వేషన్ అమలు చేయాలి. బార్ కౌన్సిల్ ఎన్నికల లో కూడా.. పరిశ్రమల ఏర్పాటు లోను, భూముల కేటాయింపుల లోను రిజర్వేషన్ల ను అమలు చేయాలి.. బిసిఉద్యోగుల కు ప్రమోషన్ల లో రిజర్వేషన్ అమలు చేయాలి.. ప్రయివేట్ కార్పొరేట్ సంస్థ లలో రిజర్వేషన్ల ను అమలు చేయాలి. ఈ అంశాల పైన ఏక గ్రీవంగా సభ్యులు ఆమోదం తెలపడము జరిగింది. అని డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు. ఈ సమావేశం లో ఉమ్మడి తెలుగు రాష్ట్రం నుంచి 16 జిల్లాల 4 రాష్ట్రల ప్రతినిధులు పాల్గొని భవిష్యత్తు కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 05:** అనపర్తి మండలం కుతుకులూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి,హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న సేవలు, వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ...గత ప్రభుత్వం హయాంలో హాస్పటల్స్ పైన ఎటువంటి నియంత్రణ లేకపోవడం వాటి పైన చాలా అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగేది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడం జరుగుతుంది.అదే విధంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఉంది. ఇక్కడకు వచ్చిన రోగులను అడుగగా మందులు సక్రమంగా అందించడం జరుగుతుందని, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.క్యాన్సర్ మరియు ఇతర వ్యాధుల గురించి అప్రమత్తం చేయాల్సిన బాధ్యత నర్స్ లు, వైద్యులు, ఆశా వర్కర్స్ అవగాహన కలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుతుకులూరు, రామవరం గ్రామాల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన తల్లిపాల వారోత్సవాలు. సిడిపిఓ లక్ష్మి.



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 5:** ధర్మవరం పట్టణంలోని రాజేంద్రనగర్ సెక్టార్ పరిధిలో గల పి ఆర్ టీ వీధిలో 1,2,3 అంగన్వాడి కేంద్రాల యందు కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ లక్ష్మీ, సూపర్వైజర్ డి.మణిమాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతూ.. తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని, తల్లిపాలు బిడ్డకు పూర్తి ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. అంతే కాకుండా తల్లిపాలు రోగ నిరోధక శక్తిని, సంపూర్ణ పోషణను, ఇస్తుందని తెలిపారు. తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకు నిమోనియా, అతిసారం, ఉపకాయం, మధుమేహం వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని అని పేర్కొన్నారు. తల్లికి కూడా గర్భసంచి, అండాశయం, రొమ్ము క్యాన్సర్లు గల ప్రమాదం ఉండదని అన్నారు. అదే విధంగా పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు మొర్రుపాలు తాగించాలని, ఇది బిడ్డకు మొదటి టీకా అవడంతో పాటు శారీరకంగా, మానసికంగా, బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

